# 13

## ఆరాధనలో సంగీతమును గూర్చి దేవుని చిత్తమును వెదకుచున్నవారి కొరకు

# బహిరంగ ఉత్తరము

ప్రియ స్నేహితుడా:

అంగీకారయోగ్యమైన ఆరాధనను గూర్చి క్రొత్త నిబంధన ఏమైతే బోధించుచున్నదో దానిని గూర్చి తెలిసికొనుటకు నీవు ఆశించుచున్నావని నేను విశ్వసించుచున్నాను. అందుచేత మనము కలసి దీనిని గూర్చి ఆలోచించుదము.

క్రొత్త నిబంధన యుగమునందు ఆరాధనలో వాద్య సంగీతమును ఉపయోగించు అంశమును గూర్చిన యథార్థమైన మరియు నిష్పక్షపాతమైన పరిశీలన రక్షణకొరకైన బాప్తిస్మము కావలెననుదానికంటె సూటియైనదికాదు. అయినప్పటికి, ఈ విషయము ఈ అంశము అనవసరమైనదని లేదా ఋజువులు సరిపడునంతగా లేవు కాబట్టి మనము విడిచి పెట్టవచ్చునను అర్థమిచ్చుట లేదు. ఎట్లు లేఖనముల దగ్గరకు వెళ్ళవలెను మరియు ఎట్లు ప్రభువు తన చిత్తమును మన దగ్గర ఆశించును అను అవగాహన కొద్దిగా ప్రమాదములో చిక్కుకొన్నది. ప్రభువు తన చిత్తమును వ్రాతరూపములో మనకు యిచ్చెను. మరియు ఇది మన విశ్వాసమును మరియు ఆచరణలను నిర్ణయించుటకు ఆధారముగా మనకు పనిచేయుచున్నది.[1]

లేఖనములు దేవునితో మన సంబంధములలో యథార్థత లేని స్వీయ పద్ధతిలో మనం ఆధారపడుటను గూర్చి హెచ్చరించుచున్నది (సామెతలు 14:12; యిర్మీయా 10:23). సద్దూకయులు "లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక పోవుట వలన" (మత్తయి 22:29) తప్పు చేయుచున్నారని యేసు చెప్పెను. ఎవరైతే ఆయనను మరియు ఆయన యొక్క బోధను తిరస్కరింతురో వారు ఆ బోధచే తీర్పు తీర్చబడుదురని ఆయన చెప్పెను (యోహాను 12:48-50). మనము ఆయనను సంతోషపెట్ట లేక పోవచ్చునేమో అనే భయము చేత మాత్రము మనము దేవునిని సేవించకపోవుచుండగా, మనము యెరిగియుండి కూడ ఆయన చిత్తమును ప్రక్కన పెట్టినట్టయితే ఆయనను యింకను సంతోషపెట్టకయున్నాము (హెబ్రీయులకు 10:31 చూడు).

ఆరాధనలో వాద్యములను ఉపయోగించుటను గూర్చి క్రొత్త నిబంధన ఏమి చెప్పుచున్నది? ఎటువంటి సంగీతమును దేవుడు కోరుకొనుచున్నాడు అను ప్రశ్నను జాగ్రత్తగా మనము పరిశీలించుదము.

*మొదటి శతాబ్దములోని సంఘములోని సంగీతమును గూర్చి మరియు ఆ సంగీతము యొక్క ఉద్దేశములను గూర్చి ఏమి చెప్పుచున్నది. పరిశీలించుటనుండి మనము దీనిని మొదలు* పెట్ట వలెను. కొన్ని లేఖన భాగములు అది గుంపుగా కూడి చేసుకొనుచున్న ఆరాధనా లేక వ్యక్తిగతమైన ఆరాధనా అనునది అస్పష్టముగా ఉన్నప్పటికిని, సందర్భమునందు స్పష్టముగానున్న లేఖనములను మనము చూచుదము.

ప్రభు రాత్రి భోజనమునందు, యేసు మరియు శిష్యులు పాట పాడిరి (మత్తయి 26:30; మార్కు 14:26), అది ఖచ్చితముగా పస్కా పండుగ జరుపుకొనుటకు సంబంధించిన, కీర్తనలు పాడు కొనుటతో కూడియున్నది (కీర్తనలు 113-118; 136). ఇది ప్రభు రాత్రి భోజనము యొక్క సందర్భమైయున్నది (లూకా 22:7, 8 చూడు).

1 కొరింథీ పత్రికలో సంఘములో సరియైన ప్రవర్తనను గూర్చి పౌలు సంఘమునకు ఆజ్ఞాపించెను. పాటలు పాడుట స్పష్టముగా ఒక క్రియయైయున్నది, మరియు సరియైన వైఖరి మరియు అవగాహనతో పాడవలెనని పౌలు హెచ్చరించెను: "ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును" (14:15బి). యింకను చూచిన సంఘమునందు ఒకడు "ఒక కీర్తన పాడవలెనని" అన్నాడు అని పౌలు తెలియజేసెను (14:26; "పాట"; NIV అని కొన్ని అనువాదములు). క్షేమాభివృద్ధి కలుగవలెననునది పౌలు హెచ్చరికలోని (ఉపదేశములోని) ఆలోచనయైయున్నది. ఆయన ఈ ఆధ్యాయములో నొక్కి చెప్పెను (4, 5, 17 వచనాలు చూడు). అందుచేత, పాడుటను గూర్చి మన చుట్టువున్న వారికి బోధించుటైయున్నది.

ఈ భావము ఎఫెసీయులకు 5:19, 20చే ఋజువు చేయబడెను. ఆ వచనమునందు పౌలు క్రైస్తవులకు ఈలాగు ఆజ్ఞ యిచ్చెను. స్పష్టముగా సంఘముగా కూడినప్పుడు ("ఒకని నొకడు" అను పదజాలమును గమనింపుము), "ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు, కీర్తించుచు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు" ఈ లేఖనభాగము ఒకనితో ఒకడు సంభాషించు కొనుటను గూర్చి సూచించుచుండగా, పాటలు పాడుట కూడా తండ్రియైన దేవునికి స్తుతులు చెల్లించుటై యున్నదని కూడ చేర్చుచున్నది. అప్పుడు, దేవునితో సంభాషించుట కూడ పాటలు పాడుటలోని ఉద్దేశముగా కూడ చేర్చబడెను.

కొలొస్సయులకు 3:16 వచనం దేవునికి స్తుతిచెల్లించుటతో పాటుగా, ఒకనినొకడు బోధించుకొనుట మరియు బుద్ధిచెప్పుకొనుటను కలుపుచున్నది: "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" (NIV). రెండు ప్రత్యేకమైన పనులు కూడియున్నవని ఈ లేఖన భాగము అర్థమిచ్చుచున్నది: (1) ఒకనికి ఒకడు బోధించుచు మరియు (2) దేవుని గూర్చి గానము చేయుచు, మరింత అక్షరార్థముగా చూచిన, పాడుట ఒకే సమయములో యితరులకు బోధించుట మరియు దేవునిని కీర్తించుటైయున్నది. "సంగీతములతోను [మరియు] కీర్తనలతోను [మరియు] ఆత్మ సంబంధమైన పద్యములతోను [మీరు] ఒకనికి ఒకడు బోధించుచు,[2] బుద్ధి చెప్పుచు కృపాసహితముగా[3] మీ హృదయములలో [మీ] దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి."

హెబ్రీ గ్రంథకర్త 13:15నందు "పాట" లేదా "పాట పాడుట" అను ప్రత్యేకమైన పదమును అనువాదములో ఉపయోగించలేదు. ఆయన ఉపదేశము పాట పాడుటను గూర్చిన ఆలోచనను తెలియజేయుచున్నది – "జిహ్వాఫలము" (the fruit of lips) దేవునికి స్తుతియాగము చెల్లించునదై యున్నది.

ఈ క్రియ చేయవలసిన సందర్భము అస్పష్టముగా ఉన్నప్పటికిని, ఒకనికి సంతోషము కలిగినా అతడు కీర్తనలు పాడవలెనని యాకోబు తెలిపెను (5:13బి), అదే లేఖన భాగమునందు ఎవనికైనను రోగము వచ్చిన అతడు సంఘపు పెద్దలను పిలువవలెనని తెలిపెను (5:14), యిది సాధారణముగా కూడుకొను దానికంటె ఎక్కువ అర్థమునిచ్చు సందర్భములు తెలియజేయుచున్నది. అయితే, కొన్ని వచనముల తరువాత, ఒకనితో ఒకడు ఒప్పుకొనుటలోను మరియు ప్రార్థించుటలోను పాలుపొందవలెనని క్రైస్తవులను ఆయన హెచ్చరించినప్పుడు, అది ఒక విధముగా సంఘముగా కూడుకొనుటను తెలియజేయుచున్నది.

పాటలు పాడుట దేవునికి స్తుతులు చెల్లించునదైయున్నది. పాట ఎల్లప్పుడు ఒకని యొక్క స్వీయానుభూతిని వ్యక్తపరచు పద్ధతైయున్నది. ఖచ్చితముగా పాత నిబంధనలో దావీదు మరియు యితర గ్రంథ కర్తలు వ్రాసిన పాటలు ఈ విధమైన వ్యక్తీకరణ కేవలము ప్రజల హృదయములను తాకుట మాత్రమే కాదు, గాని ఆత్మీయముగా ప్రత్యేకించి దేవునిని కూడ తాకును.

ఈ ఆజ్ఞ కేవలము మనలోమనకు (అనగా, మన సహోదరులు మరియు సహోదరీలు) మాత్రమే పరిమితమైయున్నదా? లేదు. హెబ్రీయులకు 2:12 మరియు రోమీయులకు 15:9 పాటలు పాడుటలో సువార్త ప్రకటన అంశమును చేర్చెను. ఈ రెండు లేఖన భాగములలోను అన్య జనుల మధ్య దేవుని నామమును వెల్లడిచేయువానిగా వర్ణింపబడెను.[4] యేసు యొక్క చర్యల ఫలితముగా, ప్రభువు నొద్దకు కొందరు అన్యులు వచ్చిరి, అది యేసు యొక్క పనిలో రోమీయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పిన ప్రకారము భాగమైయున్నది.

పాటలు పాడుట ప్రాథమికముగా సువార్త ప్రకటన కొరకు రూపొందించబడినప్పటికి, లేకపోయినప్పటికిని, ఆ విధముగా పనిచేసినప్పటి సందర్భములు కలవు, పైన పేర్కొన్న హెబ్రీ మరియు రోమా పత్రికలయందు పేర్కొన్నట్టుగా మాత్రమే కాకుండ ఫిలిప్పీ పట్టణమునందు పౌలు మరియు సీలలు ఖైదునందలి క్రియచే కూడ పాటలు పాడుట సువార్త ప్రకటన కొరకు ఉద్దేశించెనని గుర్తించవచ్చును. "అయితే మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి; ఖైదీలు వినుచుండిరి" (అపొస్తలుల కార్యములు 16:25). భూకంపము సంకెళ్ళను తీసివేసినప్పుడు మరియు తలుపులు తెరువబడినప్పుడు జైలు అధికారి తాను రక్షింపబడుటకు ఏమి చేయవలెనని అడుగునంతగా ఎరిగెను (అపొస్తలు కార్యములు 16:30) అతడు నిద్రపోవుటకు ముందు ఈ ప్రశ్న అడుగుటకు సరిపడు బోధను అతడు వారు పాటలు పాడుట మరియు ప్రార్థన చేయుటను వినుచుండెనా?

క్రైస్తవులు ఒక్క శరీరముగా పాటలు పాడుట ఐక్యతతో కూడియున్నది. పౌలు ఈ క్రింది విధముగా చెప్పినప్పుడు పాటలు పాడుటను తన హృదయములో కలిగియున్నట్టుగా ఉన్నాడు,

> వేరొక భావము గలవారై యేకగ్రీవముగా మనప్రభువైన యేసు క్రీస్తు తండ్రియగు దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తు యేసు చిత్త ప్రకారము ఒకనితో ఒకడు మనస్సు కలిసినవారై యుండునట్లు ఓర్పునకును, ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక (రోమీయులకు 15:5, 6).

పాటలు పాడుట తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాలుపొందు విషయమైయున్నది. పాటలు

పాడుటయందు యేమి పాడుచున్నదో ఎప్పుడు పాడుచున్నదో మరియు ఎంత వేగముగా పాట పాడుచున్నదో శరీరమంతయు ఏకముగా తప్పక అంగీకరించవలెను, అట్లు సంఘముగా కూడి చేయు ఆరాధనలో దేవుని ప్రజల యొక్క ఐక్యత, మన మందరమును దేవునికి స్తుతులు చెల్లించుటకు కూడివచ్చియున్నట్టుగా ఖచ్చితముగా దేవుని సంతోషపెట్టును.

గాత్ర సంగీతమును దేవునికి అర్పించుట అనేక కోణములలో ఉన్నది. యిది స్పష్టముగా దేవునియొక్క సంకల్పములో భాగమైయున్నది, మరియు ప్రతి ఒక్కరి బోధ మరియు క్షేమాభివృద్ధి కొరకై ఆయన ఉద్దేశించెను. ఆయనకు స్తుతులు చెల్లించు సాధనమైయున్నది, అవిశ్వాసులకు ఆయన వాక్యమును ప్రకటన చేయు సాధనమైయున్నది. మరియు అనేక విస్తృతమైన ఫలితములతో కూడిన క్రియయందు ఆయన ప్రజలు ఐక్యమగుటకు సాధనమైయున్నది.

యిక్కడ ప్రస్తావించుటకు తగినది కాకపోయినప్పటికిని, పదములు కొంత అర్థమును కలిగి ఉన్నవి. క్రొత్త నిబంధనలో పాటలు పాడుటను గూర్చి చర్చించుటను బట్టి, మన సొంత అర్థమును పదములపై ఆపాదించు లేదా మనము చూడవలెననుకొన్న సందర్భమును లేఖన భాగములో చదువు అధికారము మనకు లేదు. యింకను ముందుకుచూచిన, కొన్ని సార్లు కాలగమనంలో పదముల యొక్క అర్థము మారిపోవుచుండగా పత్రము వ్రాయబడినప్పుడు ప్రసిద్ధిచెందిన నిర్వచనములను ఉపయోగించుట ముఖ్యమైయున్నది. అందుచేతనే చిలకరింపు మరియు కుమ్మరింపు భావములు "బాప్తిస్మమును" గూర్చిన బైబిలు బోధపై వర్తింపజేయుట అసంబద్ధమైయున్నవి, ఎందుచేతననగా ఈ రెండు నిర్వచనములలో ఏదియు క్రొత్తనిబంధన లేఖనములో రాసిన భాగములు కావు.

ఒక దానిని మనము అర్థముచేసుకొననప్పుడు లేదా చెప్పబడిన (వ్రాయబడిన) ఒక దానిని మనము తప్పుగానెంచినప్పుడు, ఈ విధముగా ప్రశ్నించుటచే వివరణను మనము అడుగుదుము, "మీ యొక్క అర్థము ఏమిటి?" దేవునితో మనకు గల సంబంధమునందు, మనము ఆయనను అర్థము చేసుకొనుటకు వెదకుట సమానంగా ప్రాముఖ్యం (ఎఫెసీయులకు 5:15-17). ఆరాధనలో మనము ఉపయోగించు సంగీతమునకు సంబంధించి, "పాట లు పాడుట" అని అర్థమిచ్చు పదములను ప్రభువు స్థిరముగా ఉపయోగించెను. ప్రాథమికముగా మూడు పదములు కలవు, ఇవి అన్నియు ఒకేలాగు "పాటలు పాడుట" అని తెలియజేయుచున్నవి.

మొదటిది *ado* (ఈ పదమునుండి "ode" అను పదము వచ్చెను). ఈ పదమునకు ఒక మూలము, "పాడుట, సంభాషించుట" (to sing, [to] chant) అని నిర్వచించెను.[5] మరొక మూలము కేవలము "పాడుట" అని అర్థము కలిగియున్నది.[6]

రెండవ పదము *humneo* (నుండి, "hymn" అను పదము వచ్చెను). జోసప్ థేయర్ మరొకరికి వెళ్ళు చర్యా రూపకమైన (trasnsitive form) క్రియయందు ఈ పదమును ఈలాగు నిర్వచించెను, "ఒకరికి స్తుతిని పాడుట, ఒకరికి పాటలు పాడుట" మరియు స్వయం కృతాచర్యా రూపకమైన (intransitive form) క్రియయందు, "తనకు పాటలు పాడుట, తనకు పాడుట."[7] విలియం అరన్‌ట్ మరియు విల్బర్‌జింగ్‌రిచ్ అదే రీతిగా మరొకరికి వెళ్ళు చర్యా రూపకమైన (trasnsitive form) క్రియయందు "ఒకరికి స్తుతిని పాడుట, ఒకనియొక్క స్తుతికి కీర్తనల పాడుట ..." అని మరియు స్వయం కృతా చర్యా రూపకమైన (intransitive form) క్రియనందు, "పాడుట (ఒక పాటను)"[8] అని నిర్వచించెను.

మూడవ పదము (*psalmos,* ఈ పదమునుండి కీర్తన, "psalm" అను పదము వచ్చెను). ఈ పదము కొంత మిళితమైన పదమైయున్నది. మరియు పరిణామము చెందిన వృద్ధిని చూపించుచున్నది. థేయర్ మూలమునందు దీని యొక్క అర్థము "త్రుంచు, పీకు" (to pluck off , pull out) (వెంట్రుకను చేయులాగున) అని గమనించెను. తదుపరి అది ఈలాగు మార్పుచెందెను, "తాకుటచే ప్రకంపనము కలిగించు, శబ్దముచేయు," అనగా "వాద్య పరికరము యొక్క తీగలను తాకుటవలన అవి ప్రకంపనము చెందును." అట్లు చేయుటచే, "తీగలుగల పరికరమును వాయించుట సితారను (harp) వాయించుట." తదుపరి థేయార్ (Thayer) క్రొత్త నిబంధనలో ఈలాగు గమనించెను. అనగా దీని అర్థము "పాటను పాడుట, పాటలో దేవునియొక్క స్తుతులను కొనియాడుట."[9] అయితే, అరనేట్ మరియు జిన్‌గ్రచ్ ఈ పదమును ఈలాగు నిర్వచించెను. "(పాత నిబంధన) వాడుకకు సంబంధించి, పాడుట (సితారాతో [harp] తోడుగా), ఎవరి కోసమైతే స్తుతులు ఉద్దేశించబడినవో వానికి స్తుతి పాడుట."[10] కొందరు యింకొక విషయమును తెలిపిరి, క్రొత్త నిబంధనలో పాట పాడుటలో తోడుగా ఉండవలసినది "మీ హృదయము"[11] (ఎఫెసీయులకు 5:19).

ఈ చివరి పదముపై వివాదము పుట్టెను, యిక్కడ క్రియావాచకము *psallo*- గాత్ర సంగీతమైయున్నది. సంఘముగా కూడి ఆరాధించుటలో వాద్య సంగీతములు అనుమతించబడెను. మరియు అంగీకరించబడెను. ఎందుచేతననగా ఈ పదములో అంతర్లీనముగా ఉన్నదని కొందరు వాధించిరి.[12] ఈ వాదనలో మూడు బలహీనతలున్నవి. (1) ఈ పదము అర్థములో పరిణామము చెందెను. ఇది "వెంట్రుకను త్రుంచు లేదా లాగు" అను అర్థముతో ప్రారంభమాయెను. కొంతవరకు, అర్థమును మన ఆరాధనలో చేర్చుటను గూర్చి ఎవ్వరు వాదించరు, ఎందుచేతననగా, క్రొత్త నిబంధన గ్రంథకర్తలచే ఈ పదము ఉపయోగించబడు కాలమునకు ముందు ప్రాముఖ్యముగా ఈ నిర్వచనము వచ్చెను.[13] మనము పదజాలముపై "అనేక అర్థము"లను ఎంపికచేయు అవకాశమును పొందలేము మరియు ప్రపంచ చరిత్రలో సంభవించిన ఎటువంటి అర్థమునైనా వర్తింపజేయలేము. (2) ఆది క్రైస్తవులు పాడుటను గూర్చి తెలియజేయుటకు వాడిన పదమని అర్థము చేసుకొనిరి. మరియు వాద్య పరికర సహాయమును చేర్చలేదు; సంఘము గాత్రముతో పాడిరి (a cappella),[14] ప్రత్యేకించి మొదటి అనేక శతాబ్దముల వరకును.[15] (3) ఎటువంటి ఘటమును ఉపయోగించవలెనో బైబిలు ఆజ్ఞాపించుచున్నది: వ్యక్తిగతమైన హృదయము (ఎఫెసీయులకు 5:19). ఆది క్రైస్తవులు ఈ విధముగా అర్థము చేసుకొనిరి.

గాత్రముతో పాడుటను (a cappella) ఆజ్ఞాపించబడినదని ఇంకను దృఢపరచునది భాషాపరమైన వాస్తవమైయున్నది, గ్రీకు భాషలో వాద్య సంగీతమును ఉపయోగించుటకు సంబంధించిన పదములు ఉన్నవి, అయినప్పటికి క్రొత్త నిబంధన గ్రంథ కర్తలు ఆరాధనలో వాద్యమునకు అవకాశము కలిగించు ఈ పదములను ఉపయోగించలేదు.[16] ఎటువంటి సామాన్యమైన వాయిద్య పరికరాలకు సంబంధించిన భాషా ప్రయోగం యొక్క ఉపదేశం లేనందున ప్రముఖమైన ఒక హెచ్చరికగా మనకు ఉన్నది.

మనము నేర్చుకొన్నాము, (1) బుద్ధి చెప్పుట కొరకు, స్తుతి చెల్లించుటకు మరియు సువార్త ప్రకటన కొరకై ఆరాధించుటకు సంఘముగా కూడి వచ్చుటలో, పాటలు పాడుట ఒక భాగమైయున్నదని క్రొత్త నిబంధన సూచించుచున్నది, మరియు (2) క్రొత్త నిబంధన

పదజాలము స్థిరముగా "పాడుట" అని అర్థమిచ్చుచున్నది (వాద్య సంగీతముల కొరకైన అత్యంత స్పష్టముగా ఏమియు చెప్పకుండుటచే) మనము ఈ వాస్తవములనుండి పాట పాడుట ఖచ్చితముగా ఆరాధనలో అంగీకార యోగ్యమైన భాగమైయున్నదని మరియు దాని యొక్క యోగ్యతను బట్టి ఎటువంటి వివాదము మరియు ప్రశ్న ఉండబోదు అని మనము నిర్ణయమునకు రావచ్చును.

*క్రొత్త నిబంధన ఆరాధనలో వాద్యములను ఉపయోగించుటను గూర్చిన ప్రశ్నలు మరియు సమస్యలను యిప్పుడు మనము చూచుదము.* సంఘములో దేవునికి అంగీకారమైన మరియు ఆమోద యోగ్యమైన వ్యక్తపరచు సాధనము పాడుటైయున్నదనుటలో ఎటువంటి సందేహము లేదు. నిర్ణయించబడుటకు మిగిలియున్న అంశము ఏమైయున్నదనగా అట్టి కూడికలో వాద్య సంగీత సహాయమును ఉపయోగించవలెనా, లేదా?

మొదటిగా, పాత నిబంధన వాద్య సంగీతములను ఉపయోగించుటను గూర్చి స్పష్టమైన లేఖనములను కలిగియుండెను. గనుక ఆరాధనలో వాద్య సంగీతము అంగీకారమైయున్నదని అనేకులు చెప్పుదురు. అటువంటి ఆమోదము కొరకై తరచుగా పేర్కొనబడు లేఖన భాగములలో ఒకటి కీర్తన 150, యిక్కడ కీర్తనాకారుడు ఈలాగు తెలియజేసెను,

> యెహోవాను స్తుతించుడి. ...
> బూరధ్వనితో ఆయనను స్తుతించుడి;
> స్వరమండలముతోను సితారతోను ఆయనను స్తుతించుడి.
> తంబురతోను నాట్యముతోను ఆయనను స్తుతించుడి;
> తంతి వాద్యములతోను పిల్లన గ్రోవితోను ఆయనను స్తుతించుడి.
> గంభీరధ్వనిగల తాళములతో ఆయనను స్తుతించుడి. ...

దావీదు దేవాలయము మరియు దాని యొక్క ఆరాధనకు నిర్మాణమునకు సిద్ధపడినప్పుడు, అట్టి పండుగలో వాద్య సంగీతము భాగమై యుండవలెనని అతడు ఆజ్ఞాపించెను: "అంతట దావీదు – మీరు మీ బంధువులగు పాటకులను పిలిచి, స్వరమండలములు సితారాలు తాళములులోనగు వాద్యవిశేషములతో గంభీర ధ్వని చేయుచు, సంతోషముతో స్వరములెత్తి పాడునట్లు ఏర్పాటు చేయుడని లేవీయుల అధిపతులకు ఆజ్ఞ యిచ్చెను" (1 దినవృత్తాంతములు 15:16).[17] అయితే, దావీదు తన యొక్క సొంత చొరవతో ప్రవర్తించలేదు, కాని **ప్రభువు** ఆయనకు ఆజ్ఞాపించిన దానిని అమలుపరచెను. యెహెజ్కేలు దేవాలయములో సరియైన ఆరాధనను తిరిగి ఆజ్ఞాపించినప్పుడు దీనిని స్పష్టపరచెను:

> మరియు దావీదును దావీదు రాజుకు దీర్ఘదర్శియైన గాదును ప్రవక్తయైన నాతానును చేసిన నిర్ణయముచొప్పున యెహోవా మందిరములో తాళములను స్వరమండలములను సితారాలను వాయించుటకై అతడు లేవీయులను ఏర్పాటుచేసెను. ఆలాగు జరుగవలెనని యెహోవా తన ప్రవక్తలద్వారా ఆజ్ఞాపించి యుండెను. దావీదు చేయించిన వాద్యములను వాయించుటకు లేవీయులును బూరలు ఊదుటకు యాజకులును నియమింపబడిరి (2 దినవృత్తాంతములు 29:25, 26).

అందుచేత, పాత నిబంధన కాలములో **ప్రభువును** ఆరాధించుటలో అట్టి వాద్యములను ఉపయోగించుట కొరకైన లేఖనములను మరియు హెచ్చరికలను కనుగొనుట ఆశ్చర్యమేమి కాదు.

ఈ పూర్వ చరిత్రనుండి, ఎఫెసీ పత్రిక కీర్తనలు పాడుమని మనకు బోధించుచున్నది గనుక క్రొత్త నిబంధన ఆరాధనలో వాద్యములను తప్పక వాడవలెనని కొందరు వాదింతురు. కీర్తనల గ్రంథము తంబుర సితార మరియు తంతి వాద్యములు వంటి వాద్యములతో దేవుని స్తుతించుమని (కీర్తన 150లో చెప్పినట్టుగా) ఆజ్ఞను చేర్చియున్నది గనుక వాద్య సంగీతము అంగీకారము అని వారు వాదింతురు.

ఈ వాదనలోని ఒక లోపము ఏమైయున్నదనగా, మొదటి శతాబ్దపు కీర్తనలు కేవలము పాతనిబంధనవై యున్నవను. ఉహాగానమైయున్నవి. అయితే, ప్రజలు కొన్ని సార్లు ఒక "కీర్తనతో" సంఘమునకు వచ్చినప్పటి సందర్భములను పౌలు గుర్తించెను, మరియు అట్టి కీర్తనను నూతన సృష్టి లేదా ప్రకటనగా పౌలు పరిచయము చేసెను (1 కొరింథీయులకు 14:26 చూడు).[18]

కీర్తన గ్రంథములో ప్రస్తావించబడిన ప్రతి ఆరాధన విధము సమానముగా అంగీకారమైయున్నవని పరిగణించవలెను ఈ వాదము ఈ విధముగా కూడ ఊహించుచున్నది, దహన బలి అర్పణలు మరియు బలుల సంగతేమిటి? కీర్తన 66:13–15 చదువు (50:14; 54:6; 107:22; 116:17 కూడ చూడు).[19]

పాత నిబంధనలో కనిపించు ఆజ్ఞలు మరియు ఆరాధన పద్ధతులు మొత్తముగా స్వీకరించబడకూడదని మరియు క్రొత్త నిబంధన కాలములో వాడబడరాదని ఎక్కువ మంది క్రైస్తవులు అంగీకరింతురు. హెబ్రీ గ్రంథకర్త నొక్కి చెప్పిన ఒక విషయము ఏమైయున్నదనగా, పాత నిబంధన తీసివేయబడెను. మరియు క్రొత్తది దాని స్థానంలో తేబడెను (7–10 అధ్యాయాలు). చిట్ట చివరిగా, ఆయన క్రొత్త నిబంధన క్రైస్తవులను ప్రభువైన యేసును విడిచిపెట్ట వద్దని మరియు మోషే ధర్మశాస్త్రమునందలి తమ పాత మార్గముల తట్టు తిరిగి వెళ్ళవద్దని ఆయన అభ్యర్థించెను.

గలతీ పత్రిక కూడ యిదే విధమైన హేతువును పేర్కొనెను, కాని గమనించదగ్గ వ్యత్యాసముతో అయితే హెబ్రీ పత్రికలోని సమస్య ఏమైయున్నదనగా క్రైస్తవులు యేసును విడిచిపెట్టి మోషే ధర్మశాస్త్రమునకు తిరిగి వెళ్ళిపోవుచున్నారు. గలతీ పత్రికలోని సమస్య ఏమైయున్నదనగా క్రైస్తవ్యముతో పాత మోషే ధర్మశాస్త్రమును కలుపుచున్నారు. రెంటికి సంబంధించిన సంగతులను కలుపువారిని పౌలు మిమ్మును "పిలిచినవానిని విడిచిపెట్టుట" అని ప్రకటించెను (1:6). ఎవరైతే అట్టి విడచిపెట్టుటకు ప్రయత్నించుచున్నారో వారు మరి యొక సువార్తను ప్రకటించుచున్నారు. మరియు "శాపగ్రస్తుడవును" (1:8, 9).

ఈ క్రొత్త నిబంధన గ్రంథకర్తలు పాత నిబంధన ధర్మశాస్త్రమునందలి అనధికారకమైన భాగములను క్రైస్తవ్యములోనికి తీసుకొనివచ్చుటను తీవ్రముగా వ్యతిరేకించిరి. అదే తప్పిదమును మరల చేయకుండుటకు మనము తప్పక జాగ్రత్తవహించవలెను.

రెండవది, ప్రకటన గ్రంథములో పేర్కొన్న లేఖనముల ఆధారముగా క్రొత్త నిబంధన యుగములో వాద్య సంగీతములు ఆమోద యోగ్యమైనవని కొందరు సూచించిరి. ప్రస్తావించబడిన వాటిలోని వాద్యములు ఏమైయున్నవనగా, బూరలు (4:1; 8:6–12) మరియు వీణలు (5:8; 14:2). అదేవిధముగా ధూపమువేయుటను గూర్చిన లేఖనభాగము కలదు (5:8).

పరలోకములో ఉన్న ఒక విషయము ఆరాధనలోని క్రియగా మన సంఘ కూడికలలోనికి

దిగుమతి చేయు అధికారము మనకు యిచ్చుటలేదు. ఒక రచయిత మరొక సమస్యను గుర్తించెను:

> వాద్యకారుల కొరకు ప్రత్యేకించి అసౌకర్యము, ఏమైనప్పటికి, పదముల యొక్క సమస్య యున్నదా. యోహానుకు అనుగ్రహించబడిన ప్రత్యక్షత అని గుర్తుంచుకొనుము (ప్రకటన 1:1)[20] – అనగా, గురుతులు లేదా చిహ్నములో చూపించబడును. అదే భావములో యోహాను మొదట వీణలను చూచెను (ప్రకటన 5), అతడు ఒక సింహమును చూచునని ఆయన వాగ్దానము చేచెను (5:5). అయితే, "సింహము" కనిపించినప్పుడు, అది ఎంత మాత్రమును సింహముకాదు, గాని అది గొఱ్ఱెపిల్ల (6 వచనం). అయితే, అది గొఱ్ఱె పిల్ల కూడ కాదు: అది యేసు (9 వచనం). యిప్పుడు, యోహాను చూచిన సంఘము అక్షరార్థముగా సింహము కానప్పుడు మరియు గొఱ్ఱెపిల్ల అక్షరార్థముగా గొఱ్ఱెపిల్ల కానప్పుడు ఏ హేతు బద్ధతచే – లేదా జ్ఞానయుక్తముగా నిర్ణయించబడుటచే కూడ – వీణెలు అక్షరార్థమైన వీణెలుగా ఎట్లు నిరూపించబడును? ప్రత్యేకించి అది అంతయు పరలోకములో జరుగుచున్నది. పరలోకము "రక్తమాంసములు" ప్రవేశించని ప్రదేశమై యుంటుండగా (1 కొరింథీయులకు 15:50), వీణెలు మరియు పాత్రలు వంటి భౌతిక వస్తువులు అక్షరార్థముగా ఉండునని మనము యథార్థముగా భావింతుమా?[21]

పాత నిబంధనలో వాద్య సంగీతమును ఉపయోగించుటను గూర్చిన, లేఖన భాగములు, ఆజ్ఞలు కూడ మరియు ప్రకటన గ్రంథములో లేఖనభాగము మరియు పోలికలు ఉండెనని స్పష్టమై యుంటుండగా, భూమి పైన ఆరాధనలో వాద్యములను ఉపయోగించుటను గూర్చి క్రొత్త నిబంధన పూర్తిగా మౌనముగా నున్నది. దేవుడు ఆయనతో సంభాషించుటలో ఉపయోగించుటకు మాటలను ఎంపిక చేసెను (1 కొరింథీయులకు 2:11–13 చూడు), మరియు యివి అక్షరార్థమైన వాద్య సంగీతమును చేర్చలేదు. వారి యొక్క అర్థమును మార్పుచేయుట లేఖన భాగములను వక్రీకరించుటైయున్నది.

మూడవది, 1 కొరింథీయులకు 14:7, 8 వచనములయందు సంఘములలో ఆరాధన కొరకైన ప్రక్రియపై తన యొక్క మాటలలో వాద్యములను ఉపయోగించుటను గూర్చి పరోక్షముగా (alluded) చెప్పెను:

> పిల్లనగ్రోవి గాని వీణ గాని, నిర్జీవ వస్తువులు నాదమిచ్చునప్పుడు, స్వరములలో భేదము కలుగజేయని యెడల, ఊదినదేదో మీటినదేదో ఈలాగు తెలియును? మరియు బూర స్పష్టముకాని ధ్వని ఇచ్చునప్పుడు యుద్ధముకెవడు సిద్ధపడును?

అయితే, పౌలు యొక్క లేఖన భాగములు ఆరాధనలో వాద్యములను ఉపయోగించుటను అనుమతించుటలేదు లేదా ఆమోదించుట లేదు. ఈ ఉదాహరణలు సంఘములో జరుగు క్రియలు జ్ఞానయుక్తమైయుండవలెనని తెలియజేయుచున్నది. అర్థము వివరించబడకుండ భాష మాట్లాడుట గుర్తు పట్టలేని రాగమును చేయుటవంటిదై మరియు యుద్ధమునందు అస్పష్టమైన "సందేశమును" తెలియజేయు బూరను ఊదుట వంటిదైయున్నదని ఆయన తెలియజేయుచున్నాడు.

పౌలు వాద్యములను "నిర్జీవమైన" వస్తువులుగా వివరించెను (1 కొరింథీయులకు 14:7). ఆయన వ్యక్తపరచిన ఈ వివరణలో దేవునికి తెలియజేయుటకు సరిపడనివై యున్నవని సూచన ప్రాయముగా తెలియజేయుచున్నాడా? ఆయన దీనిని వివరముగా

తెలియజేయనప్పటికి, దేవాలయములో జరుగు ఆరాధనలో వాద్యములు ఉపయోగించుటను గూర్చి పౌలు పరిచయము కలిగియుండెననుటలో ఎటువంటి సందేహము లేదు[22] – మరియు యిక్కడ క్రొత్త నిబంధన సంఘములలో వాటిని వాడుటను ఆయన తెలియజేయలేదు మరియు అనుమతించలేదు.

ఆది క్రైస్తవులు వారు ఆరాధనలో పాటలు పాడునప్పుడు వాద్య సంగీతమును ఉపయోగించలేదు. మనము యింత క్రితమే గమనించితిమి. ఆది క్రైస్తవులు తమ యొక్క ఆరాధనలో వాద్య సంగీతమును చేర్చుటకు లేఖనములో ఉపయోగించబడిన పదజాలమునకు వ్యతిరేకముగా అర్థము చేసుకోలేదు. ఖచ్చితముగా, సంఘము స్థాపించబడిన తరువాత అనేక శతాబ్దముల వరకు వాద్యము ఉపయోగించబడలేదు – మరియు అప్పుడు కనీసము వివాదాస్పదము కాదు. వాద్య సంగీతము అంతిమముగా ఆరాధనలో క్రీ.శ. 7వ శతాబ్దములో ప్రవేశపెట్టబడెను. మరియు అయితే రెండవ సహస్రాబ్దివరకు సర్వసాధారణమైన వాడుకలోనికి రాలేదు.[23]

ఆరాధనలో యాంత్రిక వాద్యముల వాడుకను సమర్థించుటకు మరియు ఈ వాస్తవమును ఎదుర్కొనుటకు ముఖ్యమైన మూడు వాదనలు చేయబడెను. (1) మొదటిది ఏ విధముగా పేర్కొనుచున్నదనగా ఆది క్రైస్తవులు యూదా మత ఆచారములనుండి తమ్మును తాము దూరముగా నుంచుకొనుటకు మరియు తమ సొంత గుర్తింపును కలుగజేసుకొనుటకు ప్రయత్నించిరి. యిట్లు చెప్పుకొనుట వాద్య సంగీతములతో కలిపి దేవాలయము నందలి ఆరాధన మరియు ఆది క్రైస్తవులు – యూదులనుండి తమ్మును తాము ప్రత్యేకపరచుకొనుచున్నవారు – తమ యొక్క ఆరాధనలో వాద్య సంగీతములను వాడుటకు తిరస్కరించిరి.

ఈ వాదముతో సమస్య ఏమైయున్నదనగా, ఆది క్రైస్తవులు కేవలము తమ యొక్క సొంత ఆరాధన పద్ధతులను ఏర్పాటు చేసుకొనిరి. ఎటువంటి దైవికమైన ఆజ్ఞలు లేకుండ, అని ఊహించ వచ్చును. అయితే దీనికి వ్యతిరేకముగా, సంఘములలో పాటలు పాడుట కొరకై వివరణాత్మకమైన ఆజ్ఞను పౌలు యిచ్చెను (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16 చూడు).

మరొక సమస్య ఏమైయున్నదనగా మొదటి శతాబ్దపు యూదులు (లేదా చెర తరువాత ఏ కాలమునందలి) తమయొక్క సమాజ మందిరములో ఏ మాత్రమును వాద్య సంగీతమును ఉపయోగించలేదు. అందుచేత, ఆది క్రైస్తవులు వాద్య సంగీతమును తమ ఆరాధనలో ఉపయోగించుటను యూదులు ఉపయోగించినందువలన తిరస్కరించిరి అను ఆధారము సరికాదు. యూదులచే కేవలము యెరూషలేము దేవాలయమునందు వాద్య సంగీతము వాడబడియుండవచ్చుననుటను బట్టి యిది ప్రత్యేకించి సత్యమైయున్నది. రోమా సామ్రాజ్యం అంతట చెదరిపోయిన (పాలస్తీనాయందున్నవి కలిపి) సమాజమందిరములలో వాద్య సంగీతము ఉపయోగించబడలేదు. రోమా సామ్రాజ్యపు పౌరులు వాద్యములు లేకపోవుటను అన్య ఆరాధనకు భిన్నమైనదిగా చూచిరి, అయితే అది యూదులతో మొదటి శతాబ్దపు క్రైస్తవులను గుర్తించుటకు అన్య ప్రపంచమునకు హేతుబద్ధమైన అవకాశము కలిగెను.

(2) మొదటి శతాబ్దపు క్రైస్తవులు తమ ఆరాధనలో వాద్యములను ఎందుకు ఉపయోగించలేదు అనుటకు ప్రత్నామ్యాయమైన వివరణ యూదుల సమాజమందిరపు పూర్వపు చరిత్రనుండి (background) ఉద్భవించెను. యిక్కడ మన ముందున్న అభిప్రాయము

ఏమైయున్నదనగా, ఆది క్రైస్తవులు తమ యొక్క ఆరాధనను సమాజమందిరపు ఆరాధన తరువాత రూపొందించుకొనిరి, ప్రత్యేకించి ఆది క్రైస్తవులలో అత్యధికులు హెబ్రీయులనుండి వచ్చిరి.[24] మరల ఈ ప్రతిపాదనతో ఊహించునదేమైయున్నదనగా, ఆది క్రైస్తవులు **ప్రభువును** తాము ఆరాధించుటలో వంటి దైవికమైన ఆజ్ఞ చొప్పున కాక స్పష్టము కాని స్వీయ విధానముతో ఆరాధించిరి.

(3) ఆది క్రైస్తవులు వాద్యములను ఆరాధనలో ఎందుకు ఉపయోగించలేదనగా వారు హింసలకు గురియవుతున్నారు గనుక తమవైపు ఎవ్వరు చూడకుండునట్టు వాయించలేదు అని కొందరు వాదించిరి. ఈ ఆలోచన ప్రకారము, హింస ముగిసిపోయినప్పుడు వాద్యములు ఆమోదయోగ్యమైన ఆరాధన పద్ధతిగా ప్రవేశపెట్టబడెను. దీనికి విరుద్ధముగా, చరిత్ర ఏమి చెప్పుచున్నదనగా, ఆరాధన పద్ధతులు మరియు ఆచరణలు ఏర్పాటు చేయబడిన తరువాత మొదటి శతాబ్దపు చివరివరకు సంఘము విస్తృతమైన హింసకు గురికాలేదు.[25]

యింకను చూచిన, ఆరాధనలోనికి వాద్య సంగీతముల ప్రవేశము క్రీ.శ. 7వ శతాబ్దివరకు (లేదా కొద్దిగా ముందు కావచ్చు) సంభవించలేదు. (ఒకటి రెండు పూర్ణ ఉదాహరణ లను తప్పించి) రోమా సామ్రాజ్య చక్రవర్తులచే అధికార పూర్వకముగా గుర్తింపుపొంది,[26] సంరక్షింపబడిన తరువాత (క్రీ.శ. 313లో కాన్‌స్టెన్‌టైన్ కాలమునాటికి[27]) మూడు వందల సంవత్సరములకు ప్రవేశపెట్టబడెను. యిట్లు ఆది సంఘములో వాద్య సంగీతములు లేకపోవుటకు, వాద్య సహకారము లేని ఖచ్చితముగా గాత్ర సంగీతమైయున్న “అ కపెల్లా” (గాత్ర సంగీతము) అను పదజాలము ఆధారమైయున్నది.

ఈ వాదనలో మరియొక బలహీనత ఏమైయున్నదనగా, సంఘము వాద్యములను ఉపయోగించలేదు, ఎందుకనగా తమపై ఎవరి దృష్టి పడకుండ అని, అందుచేతనే క్రొత్త నిబంధనలో వాద్యములను ఉపయోగించుటకు అనుమతినిచ్చు పదజాలము (terminology) లేదు. అట్టి పదజాలము క్రొత్త నిబంధనలో కనిపించినట్టయిన, పైన పేర్కొన్న మాటలకు కొంత బలము ఉండెడిది, అటువంటి ఆధారముతో పాటుగా, అవి అనంగీకారమైయున్నవి.

యింకను చూచిన గమనించవలసిన హెచ్చరిక దేవుని వాక్యమును సవరణచేయుటకు సంబంధించిన హెచ్చరికయైయున్నది. ఈ హెచ్చరిక మాటలు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన రెండింటిలోను కనిపించును.

మోషే ఇశ్రాయేలీయులను హెచ్చరించెను, వారు కనాను భూభాగమునకు ప్రవేశించబోవుచుండగా, దేవుడు ఆజ్ఞాపించిన వాటితో, “దేనిని కలుపకూడదు” (ద్వితీయోపదేశకాండము 4:1, 2). అదే హెచ్చరికను సామెతల గ్రంథములోని లేఖన భాగము యిచ్చుచున్నది,

> దేవుని మాటలన్నియు పుటము పెట్టబడినవే
> ఆయనను ఆశ్రయించువారికి ఆయన కేడెము.
> ఆయన మాటలతో ఏమియు చేర్చకుము
> ఆయన నిన్ను గద్దించునేమో అప్పుడు
> నీవు అబద్ధికుడవగుదువు (30:5, 6).

క్రొత్త నిబంధన గ్రంథములో యోహాను ఈలాగు హెచ్చరించెను,

ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపినయెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును, ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును (ప్రకటన 22:18, 19).[28]

గలతీ పత్రికలో పౌలు క్రైస్తవులను కాపాడలేని విషయముతో సువార్తను పాడుచేయవద్దని హెచ్చరించెను:

క్రీస్తు కృపనుబట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగి పోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిది వరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక (1:6–9).

ఆరాధనలో వాద్య సంగీతమును ఉపయోగించుటను గూర్చి ఈ లేఖన భాగములు పేర్కొనుటలేదని కొందరు వాదింతురు. కాని అట్టి ప్రకటన (declaration) లేఖన భాగములనుండి పేర్కొనబడవలెను. ఈ లేఖన భాగములు దేవుని వాక్యమునుండి తీసివేయకూడదు లేదా కలుపకూడదని హెచ్చరించుచున్నవి.

దేవుడు ప్రత్యేకించి ప్రజలు ఎట్లు ఆయన సన్నిధికి వచ్చుచున్నారో పట్టించుకొనును. మన యొక్క విన్నపములు విజయవంతమైనవని నిశ్చయము చేసుకొనుటకు ఆయన కొన్ని సూచనలు యిచ్చెను. మానవ కోణంలో కఠినముగా పరిగణించినట్టయిన ఈ సంగతులు మనకు నచ్చనవిగానుండును. మనము చూచు రీతిగా దేవుడు సంగతులను చూడడు గనుక, ఆయన యొక్క సూచనల పట్ల జాగ్రతను వహించవలసిన ప్రాముఖ్యత యున్నది.

1 కొరింథీ పత్రిక 10 అధ్యాయంలో పౌలు, పాత నిబంధన ప్రజలకు ఏమి సంభవించెనో అది మనకు వారి యొక్క పాపమును వెంబడించకుండ ఉండుటకు దృష్టాంతముగా ఉన్నదని తెలియజేసెను. అందుచేత, దేవుడు కోరుకొనని రీతిలో ఆయన దగ్గరకు వచ్చిన వారితో ఆయన ఎట్లు వ్యవహరించెనో గమనించుట హెచ్చరికగానున్నది.

అనుమతిలేని ధూపాగ్ని వేసిన నాదాబు, అబీహూలను దేవుడు తీవ్రముగా శిక్షించెను (లేవీయకాండము 10:1, 2). బైబిలు ఈలాగు చెప్పుచున్నది, "యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతి బొందిరి." తన పరిశుద్ధతకు సంబంధించిన అటువంటి శిక్షను ఎందుకు యిచ్చెనో లేవీయకాండము 10:3 వచనములో చెప్పెను: "... 'నాయొద్దనుండు వారియందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును; ప్రజలందరి యెదుట నన్ను మహిమపరచుకొందును,' ..." దేవుడు పరిశుద్ధముగా నుంచబడవలెను. మరియు ఆయన పేర్కొన్న రీతిలో ఆయన దగ్గరకు రావలెను. క్రొత్త వాటిని ప్రవేశపెట్టుటకు అహరోను కుమారులకు అధికారములేదు.

బండతో మాట్లాడుటకు బదులుగా బండను కొట్టినందుకు కనాను భూభాగమునుండి

మినహాయించబడిన మోషే సంఘటన "చిన్న" తప్పిదమునకై తీవ్రమైన శిక్షవలె కనిపించును (సంఖ్యాకాండము 20:2-13), అయితే, దేవుడు "ఇశ్రాయేలీయుల కన్నుల యెదుట నా పరిశుద్ధత" అను పరిధిలో ఆయన మాటను గైకొనకపోవుటను బట్టి దేవుడు శిక్షించెను (12 వచనం).

తీవ్రమైన శిక్షకు మరొక పాత నిబంధన ఉదాహరణ ఉజ్జీయా (అజర్యా) సంఘటనైయున్నది. యితడు యెహోవాకు ధూపము వేయుటకు బలవంతము పెట్టెను. అది సరియైన పని కాకపోయినప్పటికి లేదా అతని యొక్క పని కాకపోయినప్పటికిని అట్లు చేసెను. దేవుడు కుష్ఠుతో మొత్తెను. అతడు శేష జీవితమంతయు జబ్బుతో ప్రజలలోనుండి వెలివేయబడి జీవించెను (2 దినవృత్తాంతములు 26:16-21).

క్రొత్త నిబంధనలో కూడాను, దేవుని యొక్క సన్నిధిలో పరిశుద్ధమైన ప్రవర్తన లేక పోవుటలోని ప్రమాదమును గూర్చిన ఉదాహరణ వెల్లడి చేయబడెను. అననీయ, సప్పీరాల వెనువెంట మరణములను గూర్చి ఆలోచించుము, వారు దేవుని పట్ల అబద్ధికులైరి (అపొస్తలుల కార్యములు 5:1-11).

దేవుని సన్నిధికి వచ్చుటలోని ఆయన దృష్టిని మనము ఎంతో పవిత్రమైనదిగా నుంచవలెను. మనము ఆయన యెదుటికి లోబడి రావలెను.

అనేకుల యొక్క అభిప్రాయమునకు విరుద్ధముగా, మత సంబంధమైన కార్యములు ప్రాముఖ్యము కాదు అని చెప్పుట తప్పైయున్నది. దేవుని ప్రజలు తమ క్రియలలో ఆజ్ఞాపించబడిన విధముగా చేయునప్పుడు దేవుడు సంతోషించడు. పరిసయ్యులకు వ్యతిరేకముగా యేసు తీవ్రమైన నేరారోపణ చేసినప్పుడు హృదయ పూర్వకముగా చేయనప్పుడు అటువంటి శూన్యమైన మతపరమైన పనులను గూర్చి యేసు తన బాధను వ్యక్తపరచెను. ఆయన పరిసయ్యులకు వ్యతిరేకముగా తీవ్రమైన ఆరోపణలు చేసెను:

> అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు పుదీనాలోను సోపులోను జీలకఱ్ఱలోను పదియవ వంతు చెల్లించి, ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును కనికరమును విశ్వాసమును విడిచిపెట్టితిరి; వాటిని మానక వీటిని చేయవలసి యుండెను (మత్తయి 23:23).

కొందరు సంఘములో ఈ లేఖన భాగమును చూచి, బోధపరమైన విషయములు (doctrinal matters) (ఉదాహరణకు, సంఘ నిర్మాణము, బాప్తిస్మము మరియు గాత్ర సంగీతము మొదలైనవి), న్యాయము, కనికరము మరియు విశ్వాసము అనుసరించబడుచున్నంతవరకు ప్రాముఖ్యము కాదని వాదింతురు. అయితే, న్యాయము కనికరము మరియు విశ్వాసముతో పాటు ఆరాధన పద్ధతులు కూడ ప్రాముఖ్యమై యున్నవని యేసు దృఢపరచెను. దేవునితో గల సంబంధమునకు సంబంధించి ఒకటి కలిగియున్నట్టయితే మరి యొకటి విడిచిపెట్టి వేయవచ్చునని యేసు చెప్పుట లేదు. మన హృదయములు దేవునితో సంబంధము లేకపోయినట్టయితే బోధ మరియు ఆరాధనా పద్ధతులు విలువలేనివై యున్నవనునది వాస్తవమైయున్నది; అయితే మన హృదయములు ఉండవలసిన రీతిలో ఉన్నట్టయితే, బోధలు మరియు ఆరాధన పద్ధతులు విశ్వాసము వెల్లడి చేయుటకవి సాధనములగును. న్యాయము, కనికరము మరియు విశ్వాసమును పక్షమున ఉండుటకు నమూనాను తిరస్కరించుటవలన,

విశ్వాస్యతను ప్రపంచములోనికి నెట్టివేయును, ఏలయనగా విశ్వాస్యత యొక్క లక్షణములను నిర్వచించునది దేవుడు గనుక.

యేసు కొండమీద ప్రసంగములో, ప్రజలు "ఆ దినమందు" (తీర్పు దినమందు) "ప్రభువా, ప్రభువాని" యేసుని పిలచుచు, ఆయన పట్ల తమ విశ్వాసమును వ్యక్తపరచిన వారి దృశ్యాన్ని వర్ణించాడు. కొందరు యేసు నామమునందు ఆకర్షణీయమైన క్రియలు చేసిరి. అయితే, యేసు ఈలాగు ప్రకటించెను, "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:23). వారు ఆయన యొద్దనుండి వేరైపోయిరి. ఎందుచేతననగా, వారు ప్రాథమికమైన విధేయతను వెల్లడి చేయుటకు తిరస్కరించిరి!

నిజమైన యజమానత్వం, ఏమైతే మనకు అంగీకారమో ఆ సంగతులలో మాత్రమే యేసుకు విధేయత చూపునప్పుడు సంభవించదు. వాస్తవమునకు అది నిజమైన సమర్పణ కాదు. బదులుగా, యేసు యొక్క యజమానత్వం, ఎందుకు ఆయన ఒక దానిని చేయుమని కోరెనో అది మనకు అర్థము కానప్పుడు, లేదా, వాటిలో మనము అంగీకరించనవసరము లేనప్పుడు కూడా మనము విధేయత చూపునప్పుడు సంభవించును. యజమానత్వమును గూర్చిన ప్రశ్న ఏమైయున్నదనగా "ఎవరు వాస్తవమునకు అధికారి?"

అనేక సమయములలో అతి ఎక్కువ ప్రాధాన్యత ప్రేమ, కనికరము, దయ, నీతి మరియు దయకంటె, బోధనాపరమైన ప్రశ్నలకు యివ్వబడుచున్నదను దానిని నేను ఖండించను. మత పరమైన గుంపులకు మధ్య సిద్ధాంత పరమైన ప్రశ్నలు గీతలను గీయుచుండగా, దేవునియందు విశ్వాసముంచువారు నిజమైన ఐక్యతను ఆధారమును ఎట్లు కనుగొందురో చూపించు ప్రయత్నమునందు మేము ఈ విషయములను తెలిపితిమి (ఇది "క్రైస్తవ" ప్రపంచమునకు ఒక విన్నపము మాత్రమే[29]).

ఒక గుంపు ఒక దానిని చేయుచున్నది. మరియొక గుంపు దానిని చేయుటలేదు అని వాదించుట మరణాంతకమైన ప్రమాదమై యున్నది. బోధపరమైన (సిద్ధాంతము) మరియు మతపరమైన ఆచరణలు రెండును (ఉంటే రెండును ఉండును లేకపోతే రెండును "ఉండవు") కావలసినవై యున్నవి. రెంటిడిని మనము చేయుదుము లేదా మనము చెయ్యము; రెండిటిని మనము విశ్వసింతుము లేదా మనము విశ్వసించము. దీనికి విరుద్ధముగా ప్రేమ, న్యాయము, కనికరము మరియు దయ దానికి సంబంధించిన విషయములై యున్నవి: మనము వాటిని ఒక్కొక్క స్థాయిలో కలిగియుందుము. యివి ఎదుగుదల మరియు పరిపక్వతతో కూడినవి; యివి దేవుని పిల్లలందరు నిరంతరము ఎదుగుచుండు మరియు పరిపక్వత చెందుచుండు అంశములైయున్నవి (ఉదాహరణకు, 2 పేతురు 1:5-8 చూడు).[30] ఒక వ్యక్తి లేదా ఒక గుంపు సంబంధంచిన విషయముల పక్షముగా రెంటిని (గుర్తించుటకు సులువైన వాటిని అనుభవముతో) తిరస్కరించుటకు ఎంచుకొనినప్పుడు ఏమి ప్రమాదకరమై యున్నది. రెండును ప్రాముఖ్యమై యున్నవని యేసు దృఢపరచెను (మత్తయి 7:21-23 మరియు 23:23 చూడు). బోధపరముగా ఖచ్చితముగా ఉండుటకు ప్రయత్నించు గుంపును గుణ లక్షణములకు సంబంధించిన వాటియందు ఎక్కువగా వృద్ధి చెందుటకు కృషి చేయుచున్న గుంపు పక్షముగా విడిచి పెట్టుటకు వ్యతిరేకముగా నేను తీవ్రముగా హెచ్చరించుచున్నాను.

ఎల్లప్పుడు మనము అనుసరించవలసిన సూత్రాలను కలిగియున్నాము. పాపకరమైనవాటిని

మరియు మనము విడిచిపెట్టవలసిన వారమైయున్నాము, సంగతులను కలిగియున్నాము. ఎందుచేతననగా అవి పాపకరములై యున్నవి గనుక, అలవాటు చెందిన పాపపు ప్రవర్తన మన ఆత్మీయ పతనమునకు దారి తీయును (గలతీయులకు 5:19–21 చూడు). అదే విధముగా, మనము సరియైన యోగ్యమైన సంగతులను చేయవలెను, ఎటువంటిదనగా దేవుని పిల్లలగుటకు కావలసిన ప్రాథమిక విధేయత (2 థెస్సలొనీకయులకు 1:7–9 చూడు). "క్రైస్తవ కృపల వలన" (2 పేతురు 1:5–8 చూడు) క్రీస్తు యొక్క స్వరూపములోనికి మనము మార్పు చెందవలెను. మనము పూర్తిగా నియమ నిబంధనలనుండి విడుదల నొందితిమని మనము ఊహించినట్టయితే, మనలనుమనమే మోసగించుకొనుచున్నాము మరియు వాస్తవమునకు సాతాను మార్గములకు మనలను మనమే లోబరచుకొనుచున్నాము (రోమీయులకు 6:1–14 చూడు).[31]

*సంఘ ఆరాధనలో క్రైస్తవులు గాత్ర సంగీత పాటలు పాడుటకు ప్రయత్నించుటతో, అనివార్యముగా, ఆక్షేపణలు తెలియజేయబడెను. ఈ ఆక్షేపణలలోని* (objections) *ఆరింటిని నేను పేర్కొన యిష్టపడుచున్నాను.*

ఆక్షేపణ 1: *"అది నిషేధించబడలేదు."* ఒక ఆక్షేపణ ఏమైయున్నదనగా వాద్య సంగీతము క్రొత్త నిబంధనలో ఖండించబడలేదు. అయితే, యిది లేఖనములను పైపైన చూచిన యిది వాస్తవమైయున్నది. అయితే ఒక్క భాగమును పరిశీలన చేయుట, భాష స్వభావమును గూర్చిన పరిజ్ఞానము లేకపోవుటను ప్రతిబింబించును. భాషలో చేర్పు మరియు మినహాయించు ఆలోచనలను తీసుకొని పోవును. ఒక వ్యక్తి ఫోర్ కారు ఖరీదుకు దరఖాస్తు వేసుకుంటె, కార్లు అమ్మేవాడికి చావరలెట్ కారును ప్రత్యామ్నాయముగా యిచ్చు అధికారము లేదు. ఒక రకమైన కంపెనీ కొరకు సంబంధించిన మాట మిగతా కార్లనన్నింటిని తనంతటతానుగా మినహాయించుచున్నది. కొందరు ఈ నియమమునకు తక్కువ ప్రాధాన్యత నిత్తురు, అయితే కలుపుటను గూర్చి మరియు తీసివేయుటను గూర్చి దేవుడు యిచ్చిన హెచ్చరికలను గూర్చి ఆలోచన చేసినప్పుడు, మరియు దేవుని దగ్గరకు వచ్చుటలో తమ సొంత పద్ధతులను ఏర్పాటు చేసుకొన్న తన ప్రజలను శిక్షించిన ఉదాహరణలను క్రోడీకరించిన, నియమము ప్రాముఖ్యమైనదగును. నాదాబు, అబీహుల ఉదాహరణలో (లేవీయకాండము 10) మరొకచోటనుండి అగ్నిని వారు తీసుకొని వచ్చుటను నిషేధించుటకు సంబంధంచిన ఎటువంటి లేఖనములేదు.

ఈ ఆక్షేపణలోని మరియొక లోపము ఏమైయున్నదనగా, యిట్లు చేర్చిన బైబిలు ఎన్ని పుంకాలు పుంకాలుగా నుండివుండెడివి. దేవుడు, ఆరాధనలో అక్కరలేని వాటినన్నిటిని, నిషేధించవలసి వచ్చినట్టయితే, బైబిలు ఖచ్చితముగా అతి పెద్ద గ్రంథమైయుండెడిది (ఖచ్చితముగా అనేక ప్రతులుగల పుస్తకమైయుండెడిది). ఎవ్వరును చదువలేనిదై వుండెడిది. విలువలేనిదైయుండెడిది. అయితే, దేవుడు మనకు ఆజ్ఞలు యిచ్చుట కొరకై భద్రపరచుటకు ఎంచుకొనిన సరిపడు సమాచారమును సంపూర్ణంగా తెలుసుకొనుటలో సమస్యను కలిగియున్నారని అర్థమగుచున్నది.

ఆరాధనలో దేవునికి అక్కరలేని వాటన్నింటిని మినహాయించుటలో ఖచ్చితముగా నుండునట్టు దేవుడు ఆశించబడినట్టయితే, ముందు తరములకు ఎక్కువ సమాచారము అర్థరహితమైయుండెను. ఉదాహరణకు, ప్రజలు తమ ఆరాధనను చేయుటకు ఈ పద్ధతిని

ఎన్నుకొనినట్టయితే, ఆరాధనలో స్వయం చలిత యంత్రములను (robot) ప్రత్యామ్నాయముగా ఉపయోగించుటను ఆయన మినహాయించి ఉండవలసి వచ్చెడిది.[32] దేవునికి ఏమి కావలయునో చెప్పుటచే మరియు ఆయన వాక్యమునకు కలుపుటను నిషేధించుటచే, సమాచారమును తెలియజేయుటలో అత్యంత ప్రభావవంతమైన రీతిని దేవుడు ఎన్నుకొనెను.

సున్నతి నిబంధనకు గురుతుగా నిరంతరము ఉండునని అబ్రాహామునకు దేవుడు వెల్లడి చేసెను (ఆదికాండము 17:9-14), కాని దేవునితో ఒకనికి గల సంబంధమునకు ఈ గురుతు యిక ఏ మాత్రమును వర్తించదని పౌలు తెలియజేసెను. యింకను ఆయన ఏమి తెలియజేసెననగా, ఒకడు సున్నతి చేయబడినట్టయితే, అతడు మొత్తము ధర్మశాస్త్రమంతటిని గైకొనవలసినదై యున్నాడని, దానిని బట్టి అతడు క్రీస్తునుండి బొత్తిగా వేరు చేయబడి యున్నాడని చెప్పెను (గలతీయులకు 5:1-6 చూడు). సిద్ధాంత (బోధ) పరమైన వాదమునకు సంబంధించిన అంశము అగువరకు సున్నతి ప్రత్యేకించి మినహాయించ బడినట్టుగా తెలియజేయబడలేదు (అపొస్తలుల కార్యములు 15).

క్రీ.శ. 7వ శతాబ్దము వరకు వాద్య సంగీతము ఒక అంశము కాలేదు. గనుక క్రొత్త నిబంధనల వాద్యములను గూర్చిన ప్రత్యేకించి మినహాయింపును ఆశించుట వాస్తవికము కాదు. సందర్భానుచితమైన అంశము, హెచ్చరిక మరియు ఆజ్ఞాపూర్వకమైన ఉదాహరణగా ఉండును.

నాకు తెలిసినంత మట్టుకు, **ప్రభువు**నకు జంతు బలులు తీసుకొని వచ్చుటకు వ్యతిరేకముగా ఎటవంటి ఖచ్చితమైన క్రొత్త నిబంధన నిషేధము లేదు. అయితే, బలి అర్పణ పద్ధతిని యేసు పూర్తిచేసి మరియు నెరవేర్చి యుంటుండగా, **ప్రభువు**నకు జంతు బలులను అర్పించుట చట్ట (ఆజ్ఞ) వ్యతిరేకమైయున్నది. క్రొత్త నిబంధన క్రింద, క్రైస్తవ అర్పణలు అలంకారరీతిగా కనీసము రెండు విధములుగా తెలియజేయబడెను: జిహ్వాఫలము (హెబ్రీయులకు 13:15) మరియు ఆయన సేవకు మన జీవితములను సమర్పించుట (రోమీయులకు 2:1, 2).

దీనికిలాగుననే, పాత నిబంధన ఆరాధనలో ధూపద్రవ్యములు అంతర్భాగము అయినప్పటికి, ఆరాధనలో ధూప ద్రవ్యములను అర్పించుటకు వ్యతిరేకముగా ఎటువంటి నిషేధము లేదు (నిర్గమకాండము 30).[33] అయితే, ఆరాధనలో అట్టి పద్ధతులు సరియైనవి కావని అనేకులు అంగీకరింతురు. ఖచ్చితముగా, అలంకారిక రీతిలో బైబిలు తెలియజేయుచున్నది. క్రైస్తవ ప్రార్థనలు దేవుని దగ్గరకు వెళ్ళు ధూప సువాసనలైయున్నవి (ప్రకటన 5:8 చూడు).

ఆక్షేపణ 2: *"అది ఆరాధనకు సహకారి."* ఈ వాదము సాధారణముగా ఆరాధనలో ఉపయోగించు కీర్తన పుస్తకము మరియు యితర సంగతులతో పోల్చుటకు ప్రయత్నము జరుగును. ఒక శతాబ్దమునకు పూర్వం ఎస్. పి. కుర్ఫీస్ ఈలాగు చెప్పెను, ఈ అంశము సాధారణమైన మరియు ప్రత్యేకమైన ఆజ్ఞలకు సంబంధించినదై యున్నది (the issue is between generic and specific commands).[34] క్రొత్త నిబంధనలో, మామూలుగా "సంగీతము చేయుము" అని (లేదా సమానమైన మరొక పదము) ప్రభువు చెప్పలేదు. కాని ప్రత్యేకముగా పాడుమని చెప్పెను. సంగీతము చేయుట, పాడుట మరియు వాద్యములు ఉపయోగించుటతో కలిపి, అనేక విధములుగా చేయవచ్చును. కీర్తన పుస్తకము "సంగీతము చేయదు," కాని ఖచ్చితముగా ఒక సహకారియై యున్నది.

అక్షేపణ 3: *"సంఘ కట్టడములకు ఎటువంటి అధికారము లేదు."* ఆదిమ సంఘము

ఎటువంటి సంఘ కట్టడములను కలిగియుండెనను సూచన యేదియు మనము కలిగి యుండలేదు, అయితే సభ్యులు సంఘముగా కూడుకొనెడివారు, సంఘముగా కూడుకొనుటకు ఒక స్థలము అవసరమైయున్నదని గ్రహించవచ్చును. ఆది సంఘము యెరూషలేమునందలి దేవాలయంలోని సొలొమోనుదను మంటపములో సంఘముగా కూడుకొనిరి[35] (అపొస్తలుల కార్యములు 3:11; 5:12), వ్యక్తుల యొక్క ఇండ్లలో (ఫిలేమోను 2; కొలొస్సయులకు 4:15; రోమీయులకు 16:5), నదితీరమున (అపొస్తలుల కార్యములు 16:13), మరియు ఎఫెస్సునందలి పాఠశాల యొక్క స్థలమునందు (అపొస్తలుల కార్యములు 19:9) కూడుకొనిరి. ఏదో ఒక స్థలము ఎంచుకొనబడెను, మరియు ఎక్కడ క్రైస్తవులు సంఘముగా కూడుకొనవలెనో అను "మాదిరి" క్రొత్త నిబంధనలో ఎక్కడను కనిపించదు.[36] ఎక్కడ కూడుకొనవలెనో ప్రస్తావించబడలేదు, అయితే దీనిని ఆరాధనలో వాద్య సంగీతమును ప్రవేశపెట్టుటకు ఒక వాదముగా ఉపయోగించుట వాద్య సంగీతమును ఉపయోగించుటకొరకైన వాదము ఖచ్చితముగా బలహీనమైనదైయున్నది.

సంఘ కట్టడమును ఉపయోగించుట తప్పై యున్నట్టయితే, ఒకదానిని ఉపయోగించుటకు ప్రవేశపెట్టుటను సమర్ధించుకొనుట తప్పైయున్నది, ఎందుచేతననగా, తప్పైయున్న వేరొక ఆచరణ ఖచ్చితముగా లేఖనముల యొక్క అధికారమును, సరిపడునదిగా లేదా అసంబద్ధమైనదిగా, తిరస్కరించుటైయున్నది. ఒక తప్పిదము మరియొక తప్పును సమర్ధించదు, అందుచేత యిది సరియైన భావమును కలిగించదు. **ప్రభువు** యొక్క ఆజ్ఞలను మనము సాధ్యమైనంత సామీప్యముగా వెంబడించుట మరియు ఆయన యొక్క చిత్తముతో మరింత సామీప్యతగల సమన్వయమును ఆచరణలో మెరుగుపరచుకొనుటకు కొనసాగించుటకు ప్రయత్నించుట అత్యంత హేతుబద్ధము కాదా?

ఆక్షేపణ 4: *"దేవుని మహిమార్థము నిమిత్తమై మనకున్న తలాంతులన్నంటిని (talents) మనము ఉపయోగించ కూడదా?"* ఈ ప్రశ్నకు జవాబు "అవును" – ఆ దేవుని చిత్తమునకు విరుద్ధము కానంతవరకు ఉపయోగించవచ్చును. ఈ వరుస క్రమములో ఉన్న హేతుబద్ధతతో, దీనిని మనము గుర్తించుకొందము, ఒక వ్యక్తి యొక్క తలాంతు ఆరాధనలోనికి ప్రవేశ పెట్టుటకు యోగ్యమైనదై యుండవలెను. "దేవునిని మహిమపరచుట" మరియు సంఘములో "ఆరాధించుట" రెండు భిన్నమైన సంగతులై యున్నది.

మత ప్రపంచములో వృద్ధిచెందుచున్న ఒక వర్గము మనము జీవితములో చేయు ప్రతీది ఆరాధనైయున్నదని వాదింతురు. ఈ వాదము ప్రత్యేకించి రోమీయులకు 12:1నందు పౌలు యొక్క గద్దింపు పై ఆధారపడియున్నది: "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. యిది సేవ (worship) మీకు యుక్తమైనది." యిక్కడ పౌలు ఉపయోగించిన "సేవ" (worship, ఆరాధన) ఆరాధన అను పదముపై దృష్టి కేంద్రీకరించబడెను. జీవితములో మనము చేయు ప్రతీది ఏదోవిధముగా ఆరాధనతో సంబంధము కలిగియున్నదనునది ఆయన యొక్క భావమైయున్నది, కాని జీవితములోని ప్రతీది సంఘములో ప్రవేశపెట్టుటకు సరియైనది కాదనునది ప్రాముఖ్యముగా గమనించవలసినదై యున్నవి.

పౌలు కొరింథీయులకు భోజనము చేయుట, సంఘములో భాగము కారాదని

తెలియజేసెను (1 కొరింథీయులకు 11:25). అందుచేత, వంటచేయు పరిజ్ఞానము భోజనమును, వంటచేయుటను లేదా భుజించుటకు సంఘముగా కూడుకొని దేవునిని ఆరాధించుటలో భాగముగా ప్రవేశపెట్టుట ఆమోద యోగ్యముకాదు. అయితే ఈ తలాంతు – అవసరతలో ఉన్నవారికి ఆహారము తీసుకొని వచ్చుటచే మరియు ప్రభువు నామమున పనిచేయుచున్నవారికి ఆహారము తీసుకొనివచ్చుటచే – దేవునికి ఘనతను తీసుకొని వచ్చుటకు ఉపయోగించవచ్చును (కొలొస్సయులకు 3:17 చూడు).

ఇదేవిధముగా, సంఘములో స్త్రీ మౌనముగానుండవలెనని పౌలు ప్రత్యేకముగా చెప్పెను (1 కొరింథీయులకు 14:34). స్పష్టముగా, అనేకమంది స్త్రీలు బోధించ ప్రతిభగల వారైయున్నారు. కాని కారణమేదైనను, సంఘములో స్త్రీలు పురుషులకు బోధించుటను **ప్రభువు** తిరస్కరించెను.[37] ఒక విధముగా, సంఘమునకు వెలుపల అపొల్లోకు బోధించుటలో పాలుపొందెను, మరియు ఆ చర్యను ఖండించిన ఋజువులేదు (అపొస్తలుల కార్యములు 18:24–28 చూడు).

వాద్యములను ఉపయోగించుటలో ఒకనికి యొక్క సామర్థ్యము ప్రజలను వినోదపరచుటకు లాభసాటియైయుండును. మరియు దేవుని అనుగుణమైన మంచి జీవితములో మరియు మార్గములలో జీవించునట్టు కూడ ప్రజలను ప్రోత్సహించ వచ్చును. యింకను, అది సంఘముగా కూడుటలోనికి వాద్య సంగీతమును ప్రవేశపెట్టుటను చట్ట బద్ధము చెయ్యదు. రోమా పత్రికలోని పౌలు పేర్కొన్న విషయము ఏమైయున్నదనగా జీవితములో మనము చేయు ప్రతి పని దేవుని చిత్తముచే పరిపాలించబడవలెను, అప్పుడు మన జీవితములు దినదినము దేవునికి అర్పణ చేయుటకు నిదర్శనముగా ఉండును. అయితే, అక్కడ పేర్కొన్న మాట మనము జీవితములో చేయు ప్రతి ఒక్కటి సంఘముగా ఆరాధించుటకు సరిపోవునని చెప్పుట సత్య దూరమైయున్నది.

ఆక్షేపణ 5: *"ఆరాధనలో వాద్య సంగీతము 'రక్షణకు' సంబంధించిన అంశము కాదు."* ఈ ఆక్షేపణ ఒక ప్రశ్నను తీసుకొని వచ్చును; అదేమైయున్నదనగా బోధలు మరల ఋజువుచేయబడవలెనని మాత్రమే యిది తిరిగి చెప్పుచున్నది. యిది అసంబద్ధము అని కేవలము నమ్ముట అది అట్లు చెయ్యదు.

దేవుడు సంగతులను మనము దృష్టించు రీతిగా చూడడు గనుక ఆరాధనలో ఆయన సన్నిధికి మనము వచ్చినప్పుడు మనము ఏమిచేయుదుమో దానిని జాగ్రత్తగా మనము పరిగణించుట అతిముఖ్యమైనదై యున్నది. నాకు ఖచ్చితముగా వాద్య సంగీతము "రక్షణ సంబంధమైన అంశము" అవునో, కాదో తెలియదు, కాని దానిని ఉపయోగించుటకు మనము క్రొత్త నిబంధనచే అనుమతించబడలేదని నేను యెరుగుదును.

ఆక్షేపణ 6: *"ఎందుకు మనము దీనిని ఒక విభజించు అంశముగా చేయుదుము?"* ఎందుచేతననగా లేఖనముల పదజాలము, చరిత్ర బలము మరియు ముందు ఉంచబడిన మాదిరిలు ఆది సంఘము వాద్య సంగీతములను ఉపయోగించలేదని సూచించుచున్నవి. వాద్య సంగీతములను ప్రవేశ పెట్టు వారే విభజనలు సృష్టించు వారైయున్నారు. వాద్య సంగీతములు లేకుండ ఆరాధించుట సరియైనది మరియు అంగీకార యోగ్యమైనది అని ప్రజలు అంగీకరించలేని చోటులేదని నేను యెరుగుదును.

వాదించు ప్రాథమికమైన నియమములలో ఒకటి ఏమైయున్నదనగా, ఎవరైతే, ఒకదానిని

మార్చుదురో వారు దాని యొక్క మార్పు విషయములో ఆధారమును చూపవలెను. మరియు క్రొత్త నిబంధన ఆరాధనలో వాద్య సంగీతము విషయంలో దాని వెనుక ఎటువంటి ఆధారము లేదు. ఈ మధ్య కాలంలోనే వాద్య సంగీతము ఆరాధననుండి మినహాయించబడెనని చరిత్ర చూపుచున్నది. ప్రధానముగా, ఎక్కడైతే వాద్య సంగీతములను ప్రవేశపెట్టబడెనో అంతకు ముందు గాత్ర సంగీతముతో పాటలు పాడిన ఆ స్థానిక సంఘములో విభజనలు వచ్చెను.

నాతో పాటు ఈ పఠనమునందు పాలుపొందినందుకు వందనములు. యివ్వబడిన విషయములలో మనము నేర్చుకొన్నది, క్రొత్త నిబంధన యుగంలోని ఆరాధనలో దేవుడు వాద్య సంగీతమును ఉద్దేశించలేదని నేను నొక్కి చెప్పదలచుకొన్నాను. ప్రజలు దానిని ఉపయోగించవలెనని దేవుడు కోరుకొనినట్టయితే, ఎటువంటి అరమరికలు లేని రీతిలో తెలియజేసియుండెడివాడు. అప్పుడు అది అంగీకారయోగ్యమై యుండెడిది. అయితే స్పష్టమై యున్నదేమైయున్నదనగా దేవుని ప్రజల సంఘము కూడికకు కొరకై సరిపడునట్టిది అధికార పూర్వకముగా అంగీకరించబడునట్టిది సంగీతమును వ్యక్తపరచుటతోను మరియు న్యాయబద్ధమైన గాత్రమును ఉపయోగించి పాడుటైయున్నది (a cappella singing). వాద్య సంగీతమును ప్రవేశపెట్టుట అగాధ జలములలోనికి (murky waters) దూకుటై యున్నది. యిది దేవుని ప్రజల మధ్యన మాత్రమే విభజనలు సృష్టించదు, నాశనకరమగు పరిస్థితులను కూడ కలిగియుండును.

---

సూచనలు

[1]భాషలతో మాట్లాడుటను దుర్వినియోగ పరచుటను గూర్చి పౌలు మాట్లాడునప్పుడు ఈ విధముగా తాను వ్రాసిన పదమును కొరింథీయులు ఉపయోగించునట్టు పౌలు ఉద్దేశించెను: "ఎవడైనను తాను ప్రవక్తననియైనను, ఆత్మసంబంధిననియైనను తలంచుకొనిన యెడల, నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువుయొక్క ఆజ్ఞలని అతడ దృఢముగా తెలిసికొనవలెను" (1 కొరింథీయులకు 14:37). దైవావేశ పూరితమైన పౌలు యొక్క లిఖిత పదము సంఘములో అంగీకార యోగ్యమైయున్న తప్పులు దిద్దు మార్గదర్శిగా పనిచేయును. [2]ఈ పదము "ప్రమాదపు హెచ్చరిక" లేదా "ఆజ్ఞ"గా కూడ పనిచేయును (Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich [Chicago: University of Chicago Press, 1957], 546. [3]ఈ లేఖన భాగమునందలి గ్రీకు మూల పదము *charis* కొన్ని సార్లు "కృప" మరియు "కృతజ్ఞత" (grace and gratitude) అను అర్థమిచ్చును, అయితే యిది "కృతజ్ఞత" (thanks) అని కూడ అర్థం (Ibid., 885-87). [4]అక్షరార్థము కంటె "పాడుట" అలంకారికముగా ఉపయోగించినదై యున్నది అనగా అన్యులకు అక్షరార్థముగా యేసు పాడలేదు. [5]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament,* trans. and rev. Joseph H. Thayer [Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1977]. Thayer and Arndt and Gingrich's revision of Bauer'sచే అనువాదము చేయబడిన పని lexicon are the two standard Greek-English lexical sources for New Testament studies. క్రొత్త నిబంధన కాలంలో పదములు ఏ రీతిగా ఉపయోగించబడెనో దానిపై అత్యంత శ్రద్ధ వహించిరి. తరువాత గ్రీకు భాష అంతటియందును ఎట్లు ఉపయోగించబడెనో శ్రద్ధవహించిరి. గ్రీకు భాష మొత్తము అంతటియందును ప్రామాణికమైన పుస్తకము Henry George Liddell and Robert Scott, *A Greek-English Lexicon,* ed. E. A. Barber (Oxford: Oxford University Press, 1968). [6]Bauer, 18. [7]Thayer, 637. [8]Bauer, 844. [9]Thayer, 675. [10]Bauer, 899.

[11]యిక్కడ గ్రీకు నిర్మాణము స్థలమును ప్రత్యేకించి చెప్పుటకు లేదా సాధనమును న్యాయ సమ్మతముగా అర్థము చేసుకొనబడును (H. E. Dana and Julius R. Mantey, *A Manual Grammar of the Greek New Testament* [Toronto: Macmillan Co., 1955], 86-91). [12]ఏ మతశాఖ యింతవరకు చెప్పకపోయినప్పటికిని నాకు తెలుసు అందుచేత వాద్య సంగీతము ఆజ్ఞాపించబడెనని చెప్పేటంత వరకు వెళ్ళిరి. అంతర్గతముగా వాద్య సంగీతమును ఉపయోగించుటను గూర్చి

పదము తెలియజేయుచున్నట్లయితే, ప్రభువు ఏమైతే ఆజ్ఞాపించెనో అట్లుగా, వాద్య సంగీతము అవసరమై యుండియుండెడిదిగా అనిపించుచున్నది. అంతకంటే ఎక్కువగా, అట్టి వాద్య పరికరములు కేవలము తీగలుగల వాద్యములై యుండవలెను, ఆ పదముచే ఆలాగు మాత్రమే చెప్పబడియుంటే, పౌలు, సీలలు ఖైదులో ప్రభువుకు పాడుచు మరియు ప్రార్థించుచువున్నప్పుడు వాద్య సంగీతములు కలిగియుండలేదని స్పష్టమగుచున్నది (అపొస్తలుల కార్యములు 16:25 చూడు). [13]"బాప్టైజ్" (baptize) అను పదము యొక్క అర్థము చిలకరించుట మరియు కుమ్మరించుట అని కూడ అర్థమైయున్నదని ఒకడు వాదించునప్పుడు, అదేవిధమైన తప్పుడు విశ్వము సంభవించును. [14]*A cappella* is an Italian phrase (from the Latin) meaning "according to the chapel." [15]ఈ ఉత్తరమునందలి తదుపరి సంఘ చరిత్రను గూర్చిన మరింత చర్చను నేను యిత్తును. అయితే, యిప్పటికి, McClintock and Strong (క్రీస్తు సంఘమునకు చెందిన వారు కాదు)లు పేర్కొన్న ఈ క్రింది వాక్యమును గమనింపుము: "గ్రీకులు, అదేవిధముగా యూదులు తమయొక్క పవిత్రమైన పాటలలో వాద్య సంగీతములను ఉపయోగించరు [అలవాటులేదు] క్రైస్తవ్యమునకు మారినవారు ఈ విధమైన పాటలు పాడుటతో పరిచయము కలిగియుండి ఉండవచ్చును; అయినప్పటికి, ఆది క్రైస్తవులు తమ యొక్క ఆరాధనలో వాద్య సంగీతమును అలవరచుటలో విఫలము చెందిరని సాధారణముగా నమ్ముదురు" (John McClintock and James Strong, *Cyclopaedia of Biblical, Theological, and Ecclesiastical Literature* [Grand Rapids, Mich.: Baker Book House, 1879], 6:759). [16]మరొక సందర్భములో, ఒక పదమును సింఫోనియ *symphonia*, లూకా 15:25లో కనిపంచును మరియు "అనేక వాద్య పరికరములచే కలుగజేయబడిన ధ్వని … *band, orchestra*" (Bauer, 788). మరొకటి *kitharizo* 1 కొరింథీయులకు 14:7 మరియు ప్రకటన 14:2నందు, అనగా అర్థము, "వీణ లేదా సితారను వాయించుట, పిల్లనగ్రోవి ఊదుట" (Bauer, 433); నామవాచక రూపకము మరింత వివరణాత్మకము (ప్రకటన 14:2; 18:22నందు కనిపించును) మరియు అర్థము, "తనసొంత పాటకు సితార వాయించువాడు, వీణ వాయించువాడు" (Bauer, 433). యింకను సంగీతమునకు సాధారణముగా మరి యొక పదము ఉన్నది మరియు ప్రకటన 18:22నందు కనిపించును, పదము (*mousikos;* "music") "సంగీతమునకు సంబంధించిన" అని నిర్వచించబడెను. మరియు "సంగీతకుడుని తెలియజేయును" (Bauer, 530). [17]ఆమోసు 6:4, 5 వచనాలు దావీదు ఆరాధనలో వాద్యములను ఉపయోగించుట ఆమోధించబడినది కాదని కొందరు వాదింతురు. అయితే ఈ వాదము, దినవృత్తాంతముల యొక్క లేఖన భాగము ప్రకారము ఈ వాదము తప్పైయున్నది. దీనికి బదులుగా ఇశ్రాయేలీయులు "యోసేపు సంతతివారికి కలిగిన ఉపద్రవమును" గూర్చి బాధ్యత లేకుండ ఉంటూ "స్వర మండలముతో కలిపి వచ్చుపాటలు పాడుచు, దావీదు వలెనే వాయించు వాద్యములను కల్పించు" కొనుచున్న ఇశ్రాయేలీయుల యొక్క నైతిక పతనము ఆమోసు ఖండించెను (6:6). యిది ప్రాధాన్యతలను మార్చి వేసిన పాత నిబంధన ఉదాహరణయై యున్నది. [18]NIV గ్రీకు పదమును "పాట" అని అనువాదము చేసెను, గాని గ్రీకు *psalmos* పదము "కీర్తనలు" "psalm" అని అనువాదము చేయబడెను. ఈ క్రింద పేర్కొన్న అనువాదములు "కీర్తన psalm" అని తెలియజేసెను: KJV, ASV, NKJV, and NASB. [19]యిందు కొన్ని కృతజ్ఞతార్పణలైయున్నవి, దానిని గూర్చిన ప్రత్యేకమైన ఆజ్ఞలు కలవు (లేవీయకాండము 7:11–15). [20]ఈ అంశము KJV పదజాలముపై ఆధారపడెను. మూలం గ్రీకు పదము *semaino,* అర్థము "సూచన యిచ్చుట"; NIV "యెరుగునట్టు చేయు" అని అర్థమును యిచ్చు పదమును మాత్రమే వాడెను.

[21]J. Curtis Manor, *Workbook on Denominational Doctrines,* vol. 1, *Basic Dogmas and Attitudes,* rev. ed. (Mariposa, Calif.: By the author, 1996), 95. [22]పౌలు యెరూషలేములోని గమలీయేలు పాదముల యొద్ద విద్యనభ్యసించియున్నాడు గనుక దేవాలయపు ఆచరణలను బాగుగా యెరిగిన వాడైయున్నాడు (అపొస్తలుల కార్యములు 22:3). [23]"సాలో" (psallo) అను గ్రీకు పదము ఆధునిక కాలపు గ్రీకుల మధ్య పూర్తిగా పవిత్రమైన సంగీతమునకు మాత్రమే వాడబడును, మధ్యప్రాచ్యమునందలి సంఘమునందు గాత్ర సంగీతము కాక మరి యేదియు కాదు, ఆ సంఘమునందు వాద్య సంగీతము ఎన్నడు తెలియదు, అది ఆది సంఘమై యున్నది. *History of Music* పై Romish రచనలపై *Sir John Hawkins* చేసిన స్కాలర్ పరిశోధన ప్రకారము పోప్ విటాలియన్, క్రీ.శ. 660లో వాద్యములను ప్రవేశపెట్టెను. ఈయన ఆర్గానును (హరుమోనియమ్‌ను) మొదట ప్రవేశపెట్టినవాడు. అయితే చరిత్రకు చెందిన విద్యార్థులు, దానికి తరువాత అనేక సంవత్సరముల వరకు వాద్యములను ప్రవేశపెట్ట లేదని సాధారణముగా అంగీకరింతురు. క్రీ.శ. 1250 థామస్ ఎక్వినాస్ ప్రాముఖ్యమైన ఈ మాటలు చెప్పెను: "మన సంఘము వాద్య సంగీతములను ఉపయోగించదు, వీణ మరియు గిటారు psalteries, (సితార) వంటివి, దేవునిని స్తుతించుటకు ఉపయోగించరాదు, సంఘము యూదయాకరణ చేయబడరాదు" (McClintock and Strong, 739). [24]అపొస్తలుల కార్య గ్రంథములో నమోదు చేయబడిన సంఘము యొక్క తొలి చరిత్ర సంఘము స్థాపించబడిన తరువాత, సువార్త యూదులు కంటే అన్యుల మధ్య విజయవంతమాయెనని స్పష్టముగా తెలియజేయుచున్నది. [25]నీరో చక్రవర్తి కాలంలోని క్రైస్తవులకు కలిగిన హింస (ఈ కాలమునందు చంపబడెను) యథార్థము చెప్పుకొనిరి. అది స్థానికమైయున్నది. మరియు రోమా సామ్రాజ్యములో మరియే యితర ప్రాంతమునకు వెళ్ళలేదు. [26]McClintock and Strong నుండి సమాచారము యివ్వబడెను, యిది తొమ్మిది వందల సంవత్సరముల తరువాత వరకు సంభవించలేదు.

[27]యిది Edict of Milan తేదీయై యున్నది, అప్పుడు క్రైస్తవ్యము యొక్క చట్టబద్ధతను గుర్తించెను (Graydon F. Snyder, "Christianity," *Anchor Bible Dictionary,* vol. 1, ed. D. N. Freedman (New York: Doubleday, 1992), 970. [28]ఈ హెచ్చరిక యోహాను ప్రకటన గ్రంథములో చూచిన దృశ్యము మరియు ప్రకటనలకు కేవలము వర్తించుననిమరియు మిగతా క్రొత్త నిబంధన అంతటికి వర్తించదని అనేకులు నొక్కి చెప్పిరి. ముఖ్యముగా ఈ అంశము యోహాను ప్రకటన యొక్క విషయమునకు సంబంధించినది అనుట సత్యమైయుంటుండగా, నియమము (principle) దేవుని చిత్తము అంతటిని వర్తించును. యితర హెచ్చరికలతో సంబంధించినది గమనించినప్పుడు యిది ప్రత్యేకించి స్పష్టమగును. [29]చింతించునదిగా, దేవునియొక్క లేఖనములపై ఆధారము చేసుకొనిన నిజమైన ఎటువంటి ప్రయత్నమునుండియైనను ఐక్యత కొరకైన విన్నపము సాధారణముగా దూరముగా జరిగిపోయెను. మరియు దేవునియొక్క బోధ మరియు ఆజ్ఞలతో రాజీపడుట ప్రయత్నము జరిగెను, మానవ జ్ఞానమును ఆధారముచేసుకొని మతశాఖలు ఐక్యమగుటకు ప్రయత్నించుచున్నవి. [30]ఈ లక్షణములు క్రైస్తవ జీవితములో "వృద్ధి" చెందవలెను అని పేతురు చెప్పెను (2 పేతురు 1:8).

[31]ఈ లేఖన భాగమునందు పౌలు యొక్క ప్రాథమికమైన విషయము, బాప్తిస్మము ముంచుట వలన జరుగవలెనని వాదించుటకు కాదు (కొందరు ఈ లేఖన భాగమును మరింత తేలికగా చేయుచున్నట్టుగా) బదులుగా, తిరిగి జన్మించుటను గూర్చి వెల్లడి పరచుచున్నది, క్రైస్తవుడు, దేవుడు మరియు ఆయన ఆశించినవాటితో సరిపడు ప్రవర్తనను ప్రదర్శించవలెను. పాపము కంటె, "నీతి సాధనములుగా" మనము దేవునికి మనలను మనము లోబరచుకోవలెను (రోమీయులకు 6:13). [32]ప్రత్యామ్నాయపరచు ఆరాధన కొరకైన పురాతత్వపు ఆధారము ఉన్నది. ఆరాధించువారు చిన్న కానుకలు యిచ్చిరి, ప్రత్యేకించి చిన్న అర్పణలు, దేవుని యొక్క బలిపీఠము లేదా స్టేజినకు ముందు అసలైన వ్యక్తికి ప్రత్యామ్నాయముగ ఆసక్తికరముగ ప్రత్యేకించి దేవుడు అట్టి ఆచరణలను మినహాయించలేదు. కాని ఆయన యొక్క అనుకూలమైన మాటలు వాటిని మినహాయించెనను అర్థమగును. అప్పుడప్పుడు, ఆరాధకులు క్రొవ్వొత్తులను వెలిగించి బలిపీఠము లేదా స్టేజినకు ముందు విడచిపెట్టెడి వారు, యిది విన్నపములకు ప్రత్యామ్నాయమైన ఆధునిక ఉదాహరణయైయున్నది. [33]అన్యులతో ధూపము వేయుట ఆరాధనలో కూడ సాధారణమైన అంశమైయున్నది. రచనలలో ఋజువు కనిపించుట మాత్రమేకాదు, పురావస్తుకు సంబంధించిన బయలుపడిన వస్తువులను బట్టికూడ ఋజువైయున్నది. [34]M. C. Kurfees *ఆరాధనలో వాద్య సంగీతము లేదా psallo* గ్రీకు *క్రియావాచకము, చారిత్రీకముగా* మరియు *తాత్వీకముగా పరిశీలించెను* (Nashville: Gospel Advocate Co., 1969), 71-78. [35]సొలొమోనుదను మంటపము విశాలమైన యెరూషలేము దేవాలయమునందు ఒక భాగమైయున్నది. మరియు "అన్యుల మంటపముగా" తెలియుచున్నది. [36]నేడు స్థానిక సంఘములు వారు కూడుకొను స్థలమునకు చెందిన ఏర్పాటులపై ఎక్కువ ధనమును వెచ్చించుచున్నవి. ఆ ప్రక్రియలో అత్యంత ప్రాముఖ్యమైన సువార్త ప్రకటన పనితో, అవసరతలో ఉన్న వారికి సేవచేయుట, మరియు సంఘ క్షేమాభివృద్ధిలో రాజీపడుచున్నవి – లేదా అశ్రద్ధచేయుచున్నవి. [37]నేడు సంఘములోని అనేకులు స్త్రీలను గూర్చి పౌలు చెప్పిన మాటలు యిక ఎంత మాత్రమును వర్తించవని వాదింతురు. అయితే, ఈ వాదము చేయువారు సృష్టి మరియు పాపము యొక్క ప్రవేశమునకు సంబంధించిన పరిస్థితులను ఆధారము చేసుకొనిన పౌలు యొక్క వివరణకు స్పందించుటలో విజయము సాధించలేదు (1 తిమోతి 2:11–14 చూడు). పౌలు యొక్క విచక్షణ, ఆచారము ఉన్నది అని పేర్కొనుటకు ముందు సృష్టినొద్దకు వెళ్ళి ఆధారము చేసుకొనుటచే నిషేధించెను.